# నగ్న చిత్రం

డా॥ పేటూరి



శీతాకాలం కావడం వల్ల సాయంత్రం ఐదున్నర గంటలకే వీధి దీపాలు వెలిగాయి. సాయం సంధ్యా సమయం గాలి మంచు గంధాన్ని శరీరానికి పూస్తున్నట్లుంది. రైల్వేస్టేషన్ ఆవరణలోని చెట్లపై పక్షుల కిలకిలా రావాల సవ్వడి. రైల్వేస్టేషన్ కాంపౌండ్ వాల్‌కు ఆనుకుని వున్న చిన్న కర్నాల వీధిలో కూడా విటుల సందడి ఎక్కువైంది. గుబాళించే సెంటు జాజిపూలమ్మే వాళ్ళ కేకలు. బ్రోకర్ల హడావిడి. చేతి రుమాలుతో ముక్కు, నోరును మూసుకుని ముఖాన్ని కప్పేసుకుని వెళ్తున్న వాళ్ళు కొంతమందైతే, తల వంచుకుని చకచకా నడుస్తూ లాడ్జీల్లోకి దూరేసేవాళ్ళు మరికొంత మంది. చిన్నకర్నాల వీధిలో లాడ్జీల్లోనే కాదు, ఇళ్ళల్లో కూడా వేశ్యావృత్తి నిర్విఘ్నంగా సాగుతుంది. చిన్నకర్నాల వీధిని కొంతమంది రెడ్‌లైట్ ఏరియా అని, మరికొంతమంది సానివాడని అంటారు. చిన్నకర్నాల వీధి పదిహేనడుగుల రోడ్డు. కార్లు, ఆటోలు లోపలకెళ్ళాలంటే కష్టం. అందుకని మోటారు సైకిల్, స్కూటర్ వాళ్ళు మాత్రమే లోపలకెళ్ళగలరు. మిగిలినవారు పాదచారులు కావలసిందే.

డుగ్... డుగ్... డుగ్ మని శబ్దం చేస్తూ వేగంగా వచ్చి చిన్న కర్నాల వీధిలోని ఓ ఇంటి ముందు ఆగింది సుజుకి మోటార్ సైకిల్. రోడ్డు ప్రక్కగా పార్కింగ్ చేసి మెల్లగా, హుందాగా నడుస్తూ ఇంట్లోకి అడుగు పెట్టాడు విశ్వం ఏ మాత్రం సంకోచం లేకుండా. నీలి రంగు షర్ట్, నల్ల జీన్స్ ప్యాంటు, కుడి చేతిలో లెదర్ బ్యాగ్, ఉంగరాల జుట్టు, గుబురు మీసాలు, చక్కగా నిమ్మపండు ఛాయ కలిగి అతను చూడడానికి ఆకర్షణీయంగా ఉన్నాడు. చెప్తేగానీ నలభై ఏళ్ళుంటాయని ఎవరూ అనుకోరు.

"నమస్కారం సార్! నిన్ననే కొత్త పిట్టొచ్చింది. పిటపిటలాడిపోతోంది. చూస్తే మీరొదలరు సార్!" అని వరండాలో ఎదురుపడ్డ బ్రోకర్ చిరునవ్వు నవ్వుతూ అన్నాడు.

విశ్వం కళ్ళు సంతోషంగా మెరిశాయి. అయినా బ్రోకర్లు అమ్మాయిలు బాగా లేకపోయినా పూరిస్తుంటారు. క్షణంలో ఆశను చంపుకున్నాడు. జేబులో నుండి సిగరెట్ పెట్టెను తీసుకుని సిగరెట్‌ను వెలిగించుకుంటూ హాలులోకి అడుగుపెట్టాడు.

"రండి బాబూ! రండి!! మీలాంటి రెగ్యులర్ కస్టమర్లు ఉండబట్టేగా కొత్తవాళ్ళను తీసుకొచ్చేది. మేడమీద కుడివైపుండే బెడ్‌రూమ్‌కెళ్ళండి' చేతిలోని కిళ్ళీని తీసుకుని నోట్లో దురుక్కుంటూ అంది నిర్వాహకురాలు ఢిల్లీబాయి.

విశ్వం అమ్మాయి అందచందాలను గూర్చి ఆలోచిస్తూ మేడ మెట్లెక్కుతున్నాడు. బాగాలేని అమ్మాయిల్ని కూడా బాగుందని ఊరించడం వీళ్ళకు మామూలే అనుకుంటూ బెడ్‌రూమ్ కేసి నడిచాడు. కుడివైపుండే బెడ్‌రూమ్ తలుపు ఓరగా మూసి ఉంది. లోపల ఫ్యాన్ గాలికి కర్టెన్ రెపరెపలాడుతోంది. తిన్నగా కర్టెన్ తొలగించి లోనికి తొంగిచూశాడు విశ్వం.

ఆమె అటువైపు తిరిగి కిటికీలో నుండి ఎదురుగా కనిపిస్తున్న రైల్వేస్టేషన్ సందడిని గమనిస్తోంది. విశ్వం రాకను ఆమె గమనించనే లేదు. వెనక నుంచి ఆమె సొంపుసొంపుల్ని చూసి ఆశ్చర్యపడ్డాడు. నల్లని పొడవాటి జడ, పచ్చటి మేనిఛాయతో ప్రకాశిస్తున్న సన్నటి నడుము, విశాలమైన జఘన భాగం, నున్నటి వీపును మూడొంతులు బహిర్గతం చేస్తున్న బుట్ట చేతుల రవిక, ఉల్లిపొర లాంటి పలుచటి గులాబీ రంగు చీరలో ఐదున్నర అడుగుల నిండైన సోయగం ఆమెది. ఆమె ముఖం చూడాలనే ఆతృత ఎక్కువైంది విశ్వంలో. వెంటనే "హలో!" అంటూ తన రాకను తెలియజేశాడు విశ్వం.

ఆమె మెల్లగా కిటికీ వైపు నుండి విశ్వం వైపుకు తిరిగింది. విశ్వం ఒక్క క్షణం నిశ్చేష్టుడై పోయాడు. ఒక మెరుపుతీగ మెరిసినట్లనిపించింది.

ఆమె నిజంగానే అందాల రాశి. గుండ్రని ముఖం, చిన్న నోరు, తేనెలూరే పెదవులు, వెన్నెలను తలపించే చిరునవ్వు, నిండైన ఎద సంపదను చూస్తుంటే విశ్వానికి మతిపోయినట్లైనినిపించింది. తాను వేశ్యల్లో ఇంత గొప్ప అందాన్ని ఏనాడూ చూడలేదు. ఆమెను ఒక్కసారి చూస్తే ఆమె నుండి దృష్టిని మరల్చుకోవడం బ్రహ్మకైనా సాధ్యం కాదనిపిస్తోంది. నిగనిగలాడే ఆమె శరీరం గులాబీలను సైతం సవాలు చేస్తున్నట్లుంది. ఆమె మెడలో సన్నని బంగారు గొలుసు, చెవులకు చిన్న దుద్దులు తప్ప ఏ అలంకారాలూ లేవు. ఎంతో నిరాడంబరంగా, మనోజ్ఞంగా ఉంది ఆమె అందం. విశ్వం ఆమె నుండి తన చూపును మరల్చుకోలేక పోయాడు.

"రండి... కూర్చోండి..." అంటూ సుతారంగా ఆహ్వానించింది. వీణలు మీటినట్లుంది ఆమె కంఠస్వరం.

విశ్వం ఇటువంటి ప్రదేశాలకు రావడం మామూలే. ఇంత చక్కని చుక్కను చూడ్డంతో అతను ఉక్కిరిబిక్కిరి అయిపోయాడు. తిన్నగా వచ్చి మంచంపై కూర్చున్నాడు. ఇంతలో ఢిల్లీబాయి వచ్చింది.

"ఏం బాబూ! నచ్చిందా?"

తల ఊపాడు, బాగా నచ్చిందన్నట్లు.

"బాబూ! రేటెక్కువవుతుంది".

"ఫర్వాలేదు...."

"నైట్ బుకింగ్ కావాలా? వెంటనే వెళ్ళిపోతారా?" అని అడిగింది ఢిల్లీబాయి.

"నైట్ బుకింగ్ చేసుకుంటాను" అన్నాడు విశ్వం.

"మీ ఇష్టం బాబూ!" అని అంటూ "ఏమ్మా! సారు మనకు బాగా కావలసిన వారు, బాగా చూసుకో!" అని అంటూ కిందకు వెళ్ళిపోయింది.

ఢిల్లీబాయి వెళ్ళిపోతూనే విశ్వం ఆమె అందాన్ని తనివితీరా చూస్తూ "మీ పేరు?" అని అడిగాడు.

"రాధ".

"మంచి పేరు శ్రీకృష్ణుడ్ని ప్రేమలో ముంచెత్తింది రాధేగా!"

"ఔను... మరి మీరు కృష్ణుడా?"

"కాదు, నా పేరు విశ్వం".

"దిగులు పడకండి. విశ్వాన్నయినా ప్రేమలో ముంచెత్తేదే ఈ రాధ...." అని అంటూ తలుపు గడిపెట్టి వచ్చి విశ్వం పక్కన కూర్చుంది.

రాధ పడుపు వృత్తిలో మెలకువలు, లౌక్యం

## చిట్కాలు

**ప్రతి** నెలా తెచ్చుకునే సరుకులను శ్రద్ధగా నిలువ చేసుకోకపోతే పురుగుపట్టి పాడవుతాయి. అవి పాడవకుండా వుండడానికి ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి.

| | |
|---|---|
| **బియ్యం** | : ఒక గుడ్డలో వేపాకుగానీ, రాతి ఉప్పుగానీ చిన్న పల్చని గుడ్డలో మూటకట్టి డబ్బాలో పెడితే పురుగు పట్టకుండా ఉంటాయి. |
| **కందిపప్పు** | : ముందుగా ఎండలో పెట్టి తర్వాత డబ్బాలో పోసుకోవాలి. లేదా చిరువేపు వేయించి డబ్బాలో పోయాలి. |
| **పెసరపప్పు** | : చిరువేపు వేయించి డబ్బాలో పోసుకోవచ్చు. |
| **మినప్పప్పు** | : ఎండలో పెట్టి తర్వాత డబ్బాలో పోసుకోవాలి. |
| **నువ్వుపప్పు** | : దోరగా వేయించి పోసుకోవాలి. |
| **శెనగపప్పు** | : ఎండలో పెట్టి నిల్వ చేసుకోవచ్చు. |
| **అటుకులు** | : పల్చని చిన్న బుట్టలో ఉప్పు మూటకట్టి పెట్టాలి. |
| **పల్లీలు** | : వేయించి పోసుకోవాలి |
| **బొంబాయిరవ్వ గోధుమరవ్వ** | : వట్టి బాండీలో దోరగా వేయించి పోస్తే పురుగు పట్టదు. వంట చేసేటప్పుడు మరలా వేయించాల్సిన అవసరం లేదు. |
| **గోధుమపిండి మైదాపిండి** | : ఒక చెంచాడు తినే సోడా, ఉప్పు కలిపి జల్లించి పోసుకోవాలి. |
| **మిరపకాయలు** | : తొడిమ తీసి పెడ్తే ముక్కిపోవు. |

**- మామిడి మహేందర్**

తెలిసింది. మెల్లగా తన ధర్మాన్ని నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో విశ్వం పరామర్శగా తన గురించి అడుగుతున్న వాటన్నింటికి సమాధానం చెప్తూ తన ఒంటిపైనున్న బట్టల్ని ఒక్కొక్కటి విప్పుతూ పూర్తిగా నగ్నంగా మారింది. విశ్వం కళ్ళకు పాతికేళ్ళ రాధ శృంగార దేవతగా కనిపించింది. ప్రపంచంలోని అందాలను రాశి పోసినట్లుంది. సూర్యచంద్రుల కాంతి ఆమె వక్ష స్థలంలో దాగున్నట్లుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఆమె రతీదేవి, వీనస్, ఆఫ్రోడాయిట్‌లకు ప్రతిరూపం. మిరుమిట్లు గొలిపే రాధ శరీరాన్ని కన్నార్పకుండా చూస్తూ 'బ్యూటీఫుల్' అనుకున్నాడు విశ్వం.

❊ ❊ ❊

ఉదయం పది గంటలు కావొస్తోంది. స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు పెయింటింగ్ అధ్యాపకుడు విశ్వం కోసం ఎదురుచూస్తున్నారు.

"ఒరేయ్! మన విశ్వం సార్ నిన్న రాత్రి చిన్నకర్నాల వీధికి వెళ్ళడం చూశావ్రా" అన్నాడో విద్యార్థి.

"అక్కడికి నువ్వెందుకెళ్ళావురా?" అన్నాడు ఇంకో విద్యార్థి.

"నేను రైల్వేస్టేషన్‌కు పోతూ చూశావ్రా".

"ఎంతైనా విశ్వం సారు భలే రసికుడురా! ఆయనకిది మామూలేగా!" అన్నాడు మరో విద్యార్థి.

ఈ మాటలు క్లాసురూమ్‌లోకి వస్తున్న విశ్వం చెవిలో పడ్డాయి. తనలో తాను చిన్నగా నవ్వుకున్నాడు. ఆయిల్ పెయింటింగ్స్‌తో కాన్వాసుపై ప్యాచ్‌వర్క్ ఎలా చేయాలో క్లాసు తీసుకున్నాడు. విశ్వం క్లాసు అయ్యాక ఒక సర్క్యులర్‌ను గురించి విద్యార్థులకు వివరించాడు.

"మీలో ఔత్సాహిక కళాకారులు లండన్‌లోని యూరోపియన్ ఆర్ట్ ఎగ్జిబిషన్ వారు నిర్వహించే పెయింటింగ్ పోటీలకు మంచి సబ్జెక్టును ఎన్నుకుని పెయింటింగ్స్ వేసి పంపండి.విలువైన అవార్డులు లభిస్తాయి. ఆసక్తి ఉన్నవాళ్ళు వివరాల కోసం నోటీసు బోర్డును చూడండి" అని చెప్పి క్లాసు నుండి నిష్క్రమించాడు విశ్వం.

❊ ❊ ❊

"రండి బాబూ! రండి! కొత్త అమ్మాయిలు వచ్చారు పిలుస్తాను చూస్తారా?" అని అంది ఢిల్లీబాయి.

"ఊహూ... రాధే కావాలి".

"అదేంటి బాబూ ఆశ్చర్యంగా ఉందే! వచ్చిన ప్రతిసారీ కొత్తమ్మాయిలు కావాలనేవాడివి. రెండు నెలలుగా చూస్తున్నాం. వచ్చినప్పుడల్లా రాధ కావాలంటున్నావు. అది నీకు అంత బాగా నచ్చిందేమిటి?" అని ఆశ్చర్యంగా కళ్ళు చిట్లించి అంది ఢిల్లీబాయి.

"అవును" అని ముక్తసరిగా అన్నాడు విశ్వం.

"ఆ అమ్మాయి..." అంటూ మిడిగుడ్లేసుకుని నీళ్ళు నమిలింది ఢిల్లీబాయి.

"ఆ అమ్మాయికేమైంది?" అని ఆతృతతో అడిగాడు విశ్వం.

"ఎలా చెప్పాలో, ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు. రాధ ఊరికి పోతానని చెప్పి సాయంత్రం వెళ్ళిపోయింది బాబూ!" అంది విశ్వం కళ్ళలోకి సూటిగా చూడలేక తలదించుకుని.

విశ్వానికి ఎందుకో నిర్వాహకురాలి ప్రవర్తన అనుమానం కలిగించింది. వెంటనే బయటికొచ్చి బైక్ స్టార్ట్ చేసుకుని బయలుదేరాడు. చిన్నకర్నాల వీధి మలుపు దగ్గర బ్రోకర్ ఎదురయ్యాడు. బండి ఆపి వాడిని రాధ గురించి అడిగాడు.

వాడు విశ్వానికి అబద్ధం చెప్పలేకపోయాడు.

"చెప్పు ఏం జరిగిందో?" అని బ్రోకర్‌ను నిలదీశాడు విశ్వం.

"ఏం లేదు సార్! రాత్రి రాధకు బాగా జ్వరం వచ్చింది. తెల్లారాక కూడా తగ్గలేదు. గవర్నమెంటు ఆస్పత్రిలో చేర్చినాము. అక్కడుంది. కావాలంటే పోయి చూసుకోండి" అన్నాడు బ్రోకర్.

విశ్వం వెంటనే గవర్నమెంటు ఆస్పత్రికెళ్ళాడు. రాధ ఉన్న జనరల్ వార్డులోకి వెళ్ళి చూశాడు. అక్కడ రాధ లేదు. వెంటనే డ్యూటీలో ఉన్న డాక్టర్‌ను కలిసి రాధ గురించి వాకబు చేశాడు.

"మీరు ఆమెకు ఏమవుతారు?"

"... ..."

"ఆమెకు రక్తపరీక్షలు చేశాం. ఆమెకు హెచ్.ఐ.వి. పాజిటివ్ అని రిపోర్టు వచ్చింది".

"అంటే ఆమెకు ఎయిడ్సా?" విశ్వాన్ని ఎవరో లోయలోకి నెట్టేసినట్లనిపించింది. సన్నగా శరీరం కంపించింది.

"యస్! ఆమెకు ఈ సంగతి తెలిసి ఎవరికీ చెప్పకుండా ఇక్కడ్నుంచి వెళ్ళిపోయింది" అన్నాడు డాక్టర్ చేతిలోని స్టెత్‌ను మెళ్ళో వేసుకుంటూ.

"ఆమె గురించి మీకేమైనా వివరాలు తెలుసా? తెలిస్తే మాకు చెప్పండి. ఆమెను ఒప్పించి ట్రీట్‌మెంట్ ఇస్తాం" అని విశ్వంతో చెప్పి డాక్టరు వెళ్ళిపోయాడు.

విశ్వానికి కాళ్ళూ, చేతులూ ఆడలేదు. ఒక్క క్షణం నిస్సత్తువ ఆవహించింది. పక్కనే ఉన్న విజిటర్స్ బెంచీపై కూలబడ్డాడు. తలను చేత్తో పట్టుకుని కళ్ళు మూసుకున్నాడు. కాసేపటికి విశ్వం తేరుకుని ఏదో ఆలోచన వచ్చినవాడిలా చకచకా హాస్పిటల్ బయటకొచ్చి బైక్ మీద నేరుగా రైల్వేస్టేషన్‌కొచ్చాడు. అక్కడ అన్ని ప్లాట్‌ఫాంలను వెదికాడు. ఎక్కడా కనిపించలేదు. ఇక లాభం లేదనుకుని వెనుదిరిగిపోతుంటే పార్శిల్ ఆఫీసు ముందున్న బెంచీ ముందు ఎవరో ముఖాన్ని చీరకొంగుతో కప్పుకుని తనకేసి భయంగా చూస్తున్నట్లు కనిపించింది. పార్శిల్స్ అడ్డంగా ఉండడం వల్ల గుర్తు పట్టడం కష్టంగా ఉంది. కాస్త ముందుకెళ్ళి చూశాడు. సందేహం లేదు. ఆమె రాధే. తాను రాధ శరీరాన్ని అణువణువు చూశాడు కాబట్టి వెంటనే పోల్చుకోగలిగాడు. విశ్వాన్ని చూసి రాధ ముఖం

(22వ పేజీ చూడండి)

## ఆమని కోయిల

కుహూ కుహూ మనకే ఓ పిచ్చికోయిలా!
నీ పాట మధురిమలు
మా వరకు చేరవే ఓ కోయిలా!
మల్లెల పరిమళాలు - గున్నమామిడి
రుచులు మా కేలనే పిచ్చికోయిలా!
యంత్రాల రొదలు - జనారణ్య ఘోషలు
మా చెవులకు ఇంపులే కోయిలా!
కాలుష్యపు కోరలలో - కరకుతనపు
నీడలలో
చైత్ర పూర్ణిమలు - మామిడాకు
సువాసనలు
మా మదిని మురిపించలేవులే
ఎదలో మధురోహలు కలిగింపలేవులే!
ఆమని అందాలకంటే
శిశిరాల శిథిలాలే
మాకెంతో ఇంపులే కోయిలా!
పెంచుట కంటే త్రుంచుటలోనే
మాకెంతో నేర్పులే ఓ వెర్రి కోయిలా!
అందుకేనేమో నీవు దూరాలకు
సుదూరాలకు పారిపోయావు ఓ కోయిలా!!

- డాక్టర్ కె.వి.ఎల్. కామేశ్వరి

చాటేసింది.

"రాధా!"

"... ..."

"నాకంతా తెలుసు. నాకెందుకు ఫోన్ చేయలేదు?" అని సూటిగా అడిగాడు విశ్వం.

రాధ ముఖాన్ని కప్పుకున్న చీరకొంగును తొలగించింది. ఆమె కళ్ళల్లో కన్నీళ్ళ జలపాతాలు. ఒక్కసారిగా దుఃఖం ముంచుకొచ్చింది. నోట్లో చీరను కుక్కుకుని ఆపుకోవడానికి ప్రయత్నించింది.

"ఊరుకో! నేనున్నాను. ఇలాంటి పరిస్థితుల్లో అధైర్య పడకూడదు".

"... ...."

"మీ ఊరికి వెళ్తున్నావా?"

"ఏ ముఖం పెట్టుకుని వెళ్ళేది. ఈ పరిస్థితుల్లో వెళ్తే నాతోపాటు అందరూ బాధపడడమే కాదు, నరక యాతన అనుభవిస్తారు. మా కుటుంబానికి ఇప్పటికే తలవంపులు. ఇక ఈ విషయం కూడా తెలిస్తే ఇంకేమైనా ఉందా?" అంది రాధ రోదిస్తూ.

"అందుకని ఎక్కడకెళ్ళాలని వచ్చావు?"

"అదే అర్థం కావడం లేదు" అంది నిర్లిప్తంగా.

"మరేం ఫర్వాలేదు నాతో రా!"

"మీతోనా?"

"అవును! నాతోనే"

* * *

"ఒరేయ్! విశ్వం మేష్టారు ఒక వేశ్యను తీసుకొచ్చి ఒక అద్దె ఇంట్లో ఉంచుకున్నాడట. పైగా ఆమెకు ఎయిడ్స్ అట. ఆ వీధిలో ఉండే ఓ

## సొగసుచిత్రం

(19వ పేజీ తరువాయి)

ఫ్రెండ్ నాకు చెప్పాడు" అన్నాడో విద్యార్థి క్లాసురూమ్‌లో.

"అబ్బ! విశ్వం సార్‌కు ఎంత ధైర్యం?"

"అందుకేరా! విశ్వం సార్ వాళ్ళావిడ సార్‌తో గొడవ పెట్టుకుని పిల్లల్ని తీసుకుని పుట్టింటికెళ్ళి పోయిందట".

"ఛీ... ఛీ... సార్‌కిదేం పోయేకాలం? ఒక వేశ్య కోసం తన జీవితాన్ని పాడుచేసుకున్నాడు" అంటూ అసహ్యించుకున్నాడు మరో విద్యార్థి.

"ఒరేయ్! ఈ మధ్య విశ్వం సార్, చాలా నీరసంగా కనిపిస్తున్నాడు. బహుశా సార్‌కు కూడా ఎయిడ్స్ సోకినట్లుంది. అందుకే ఇద్దరూ లైలా మజ్నూల్లా మరణించాలనుకుంటున్నారేమో!" అన్నాడు ఇంకొకడు.

ఈ విషయాలన్నీ ఆ నోటా ఈ నోటా పడి అందరికీ తెలిసిపోయింది. ప్రిన్సిపాల్ దృష్టికెళ్ళింది.

"విశ్వం నాకు తెలిసి చాలా మంచివాడు. ఇందులో ఏదో మతలబుంది. అయినా ఇది అతని పర్సనల్ మేటర్. ఈ విషయంలో మనమెవ్వరం జోక్యం చేసుకోవడానికి వీల్లేదు" అని తోటి స్టాఫ్ మెంబర్స్‌తో ప్రిన్సిపాల్ అన్నాడు. ఇంతలో...

"మన కాలేజీ ముందు ఫైన్ ఆర్ట్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థి రమేష్ స్కూటర్‌ను లారీ గుద్దేసింది. బాగా గాయాలయినట్లున్నాయి" అంటూ ఓ స్టూడెంట్ పరుగెత్తుకుంటూ వచ్చి కనిపించిన స్టాఫ్‌కు, స్టూడెంట్స్‌కు చెప్పాడు.

అప్పటికే కొంతమంది విద్యార్థులు పక్కనే ఉన్న నర్సింగ్ హోమ్‌కు రమేష్‌ను తరలించారు.

"పేషెంట్‌కు బ్లడ్ బాగా పోయింది. వెంటనే అతనికి బ్లడ్ ఎక్కించాలి. అతనిది ఎ-నెగటివ్. రేర్ గ్రూప్. బ్లడ్‌బ్యాంకులో కూడా లేదు. మీలో ఎవరికైనా ఎ-నెగటివ్ వుంటే వెంటనే బ్లడ్ యివ్వాలి. లేదా పరిస్థితి చేయి దాటి పోతుంది" అని డాక్టర్ స్టూడెంట్స్‌తో కంగారుపడుతూ అన్నాడు.

అక్కడున్నవాళ్ళల్లో ఎవ్వరికీ ఎ-నెగటివ్ గ్రూపు లేదు. అందరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంటున్నారు.

ఈలోగా విశ్వం ఒకరిద్దరు కొలీగ్స్‌తో నర్సింగ్‌హోంకు వడివడిగా చేరుకున్నాడు. స్టూడెంట్స్ బ్లడ్ గ్రూప్ విషయం చెప్పారు.

"నథింగ్ టు వర్రీ! నాది ఎ-నెగటివ్ గ్రూప్ బ్లడ్డే" అని అన్నాడు విశ్వం.

స్టూడెంట్స్ తెల్లబోయారు. విశ్వం సార్‌కు ఎయిడ్స్ ఉందని ప్రచారం జరుగుతోంది. అతని బ్లడ్‌ను ఎక్కిస్తే ఎలా?.... అనుకుంటూ ప్రశ్నార్థకంగా ఒకరినొకరు చూసుకున్నారు.

"అయాం రెడీ! నా బ్లడ్‌ను టెస్ట్ చేసి తీసుకోండి" అని డాక్టర్‌తో అన్నాడు స్టూడెంట్స్ సంకోచాన్ని గమనించి.

"ఓ.కే. ఇట్సాల్ రైట్" అంటూ విశ్వాన్ని ల్యాబ్‌కు తీసుకెళ్ళాడు డాక్టర్.

కాసేపటికి బ్లడ్ రిపోర్టులు వచ్చాయి. స్టూడెంట్స్ ఆదుర్దాగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికిప్పుడే ఎ-నెగటివ్ బ్లడ్ గ్రూప్ వాళ్ళను వెదికిపట్టడం ఆషామాషీ విషయం కాదని వాళ్ళకూ తెలుసు.

"సార్! యువర్ బ్లడ్ ఈజ్ ఓ.కె. నో ప్రాబ్లమ్!" అన్నాడు డాక్టర్ అక్కడున్న వాళ్ళందరి ముందు.

విశ్వం గాయపడిన స్టూడెంట్‌కు బ్లడ్ ఇచ్చేశాడు.

"పేషెంట్ ఈజ్ అవుట్ ఆఫ్ డేంజర్ నౌ! ఓ అరగంటలో స్పృహలోకొస్తాడు. కాలు కాస్త ఫ్రాక్చరైంది. కట్టు కడితే సర్దుకుంటుంది. సమయానికొచ్చి బ్లడ్ ఇచ్చి పేషెంటు ప్రాణాలను కాపాడారు. ఎనీ హౌ ఐ కంగ్రాట్యులేట్ యు!" అంటూ డాక్టర్ విశ్వాన్ని అభినందించాడు.

విశ్వం కళ్ళల్లో ఆనందం కొట్టొచ్చినట్లు కనిపించింది.



"విశ్వం! మీకు ఇంకో గుడ్ న్యూస్" అంటూ ప్రిన్సిపాల్ అక్కడకు చేరుకున్నాడు.

"ఏమిటి సార్?" అన్నాడు ఆశ్చర్యంతో విశ్వం.

"నువ్వు పెయింట్ చేసి పంపిన 'నగ్న సౌందర్యం' చిత్రానికి యూరోపియన్ ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో ఫస్ట్ ప్రైజ్ వచ్చిందట. దాన్ని లండన్‌లో ప్రముఖ అడ్వర్‌టైజ్ కంపెనీవాళ్ళు వేలంలో లక్ష డాలర్లకు కొన్నారట. మొత్తం కలిపి చెక్కు రూపంలో నీకు యాభై లక్షల రూపాయలు పంపుతున్నట్లు ఇప్పుడే కాలేజీకి మెసేజ్ వచ్చింది. మన వైస్-ఛాన్సలర్ స్వయంగా వచ్చి నిన్ను అభినందిస్తాడట. మన కాలేజీకి నువ్వు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపును తెచ్చావు. అయామ్ వెరీ ప్రౌడ్ ఆఫ్ యు విశ్వం!" అని విశ్వం చేతుల్ని పట్టుకుని ఊపుతూ ఉద్వేగంగా, సంతోషంగా అన్నాడు ప్రిన్సిపాల్.

"కంగ్రాచ్యులేషన్స్ సార్" అంటూ స్టూడెంట్స్ విశ్వానికేసి మళ్ళీ ఆశ్చర్యానందాన్ని ప్రకటించారు.

"సార్! మాకంతా అయోమయంగా ఉంది" అని ఒక విద్యార్థి మెల్లగా నసుగుతూ అన్నాడు.

"మీరనుకున్నట్లు నేను వేశ్యల దగ్గరకెళ్ళి గంటలు గంటలు గడిపేది ఆర్ట్ వర్క్ కోసమే గానీ మరో దురుద్దేశ్యంతో కాదు. మామూలు స్త్రీలు ఇలాంటి మోడలింగ్‌కు ఒప్పుకోరు కదా! వేశ్యలు నగ్నంగా పోజులిచ్చినా నా ఆలోచనంతా నేను సాధించబోయే ఇంటర్నేషనల్ అవార్డుమీదే నిమగ్నమై ఉండేది. ఆర్టిస్ట్ అనేవాడికి తను చేస్తున్న పనిమీదే మనస్సు లగ్నమై ఉండాలి. నేను ఎన్నాళ్ళ నుండో అన్ని ఒంపుసొంపులున్న పరిపూర్ణ అందాల రాశి కోసం ఎదురుచూసేవాడ్ని. అందుకోసమే వేశ్యా గృహాలకెళ్ళే వాడ్ని. ఒకసారి రాధనే వేశ్యలో అన్ని అందాలు కనిపించాయి. యూరోపియన్ ఆర్ట్ ఎగ్జిబిషన్‌కు ఆమెను మోడల్‌గా తీసుకుని పెయింటింగ్ వేసి పంపాను. ఆ పెయింటింగ్ నాకు ఎంతో బాగా నచ్చింది. దానికి 'నేకెడ్ బ్యూటీ' అనే పేరు పెట్టాను. నాకు అవార్డు వస్తుందని ఊహించలేదు. చేసే పనిలో చిత్తశుద్ధి, ఏకాగ్రత ఉంటే ఎవరికైనా విజయం తప్పకుండా వర్తిస్తుంది. నేను పెయింటింగ్ పూర్తయ్యాక కూడా ఆమె దగ్గరకు ఎన్నోసార్లు వెళ్ళడానికి కారణం ఆమె మంచితనం. ఆమె ఉన్నత కుటుంబంలో పుట్టింది. ప్రేమలో మోసగింపబడి నరక కూపంలోకి వచ్చి చేరింది. ఆమె తన సంగతంతా నాకు చెప్పింది. పైగా తనకు ఎయిడ్స్ అని తెలిసి తల్లడిల్లి పోయింది. ఆ సమయంలో మానవత్వంతో ఆమెకు ట్రీట్‌మెంట్ ఇప్పించాలనే ఉద్దేశ్యంతో ఆమెకు నీడ కల్పించాను. ఇది తప్పంటారా?" అని సూటిగా విద్యార్థులను ప్రశ్నించాడు విశ్వం.

విశ్వం హిమాలయాలంత మహోన్నత వ్యక్తిగా నిలిచాడు. విశ్వమంత విశాల మనస్తత్వం కలిగిన విశ్వంకు మనసులోనే మోకరిల్లారు విద్యార్థులు.

"సారీ సార్!" అన్నారు విద్యార్థులు కంట తడి పెట్టుకుంటూ.

హాస్పిటల్ నుండి విశ్వం త్వరత్వరగా రాధకు తన కొచ్చిన అవార్డు గురించి చెప్పాలని వచ్చాడు. ఇల్లు బార్లా తెరిచి ఉంది. విశ్వం లోనికెళ్ళాడు. బెడ్‌రూమ్ తలుపు కూడా తెరిచి ఉంది. బెడ్ మీద రాధ నిద్రపోతోంది.

"రాధా! రాధా!!" అని లేపాడు.

ఆమె కదలలేదు. మెదలలేదు. శ్వాస చూశాడు.

ఆగిపోయి ఉంది.

"రాధా..." అంటూ బిగ్గరగా అరిచాడు.

టేబుల్‌పైన రెపరెపలాడుతున్న ఉత్తరాన్ని తీసుకుని చదవనారంభించాడు విశ్వం.

"గౌరవనీయులైన విశ్వం గారికి...

ఇప్పుడే టీ.వి. వార్తల్లో మీకు అవార్డు వచ్చిందని విన్నాను. నా ఆనందానికి అవధుల్లేవు. మీ కష్టానికి తగిన ప్రతిఫలం లభించింది. మీకు అంతర్జాతీయ గుర్తింపొచ్చింది. ప్రతి మనిషికి ఒక ఆశయమంటూ ఉండాలి. దానిని నెరవేర్చుకోగలగాలి. అందులో మీరు సఫలీకృతు లయ్యారు. నేను తెలియక వేసిన తప్పటడుగు నా జీవితాన్ని నరకం చేసింది. కానీ మీ పరిచయం నా జీవితానికి సార్థకత చేకూర్చింది. ఇక నేనున్నా, లేకున్నా నా చిత్రాలు పదిమందికి ఆనందాన్ని చేకూరుస్తాయి. నా అందానికి ప్రపంచ గుర్తింపు తెచ్చారు. నాకొచ్చిన ఈ జబ్బు నయమయ్యేది కాదు. ఎప్పటికైనా నేను రాలిపోవాల్సిందే. మురికి కూపంలో నలిగిపోయిన పువ్వుకు మళ్ళీ సుగంధాన్ని అద్దారు మీరు. ఎన్ని జన్మలెత్తి మీ రుణం తీర్చుకోగలను? నేను బ్రతికి ఉంటే బంగారం లాంటి మీ భవిష్యత్తు నాశనమై పోతుంది. ఇప్పటికే నా వల్ల మీరు అపనిందల పాలైపోయారు. మీ లాంటి మనసున్న మనిషికి నా ప్రాణమిచ్చి కొంత రుణ విముక్త నవ్వాలనుకున్నాను. నేను మరణించాననుకుంటే పొరపాటే. మీ చిత్రాల్లో ఎప్పటికీ ఉంటాను సజీవంగా....

శెలవ్

మీకు ఏమీ కాని రాధ"

విశ్వం కళ్ళల్లో సుడిగుండాలు తిరిగాయి.

* * *

ఫైన్ ఆర్ట్స్ కళాశాల కోలాహలంగా ఉంది. సాయంత్రం ఆరు గంటలకు వైస్ ఛాన్సలర్ కారు కళాశాల ప్రాంగణానికి చేరుకుంది. కళాశాల ఆడిటోరియం ముస్తాబై ఉంది. విద్యార్థులు, అధ్యాపకులతో పాటు, పుర ప్రముఖులతో కిక్కిరిసి ఉంది. కార్యక్రమం మొదలైంది. విశ్వానికి సన్మానం చేసిన వైస్ ఛాన్సలర్ లండన్ నుండి యూరోపియన్ ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వాహకులు పంపిన యాభై లక్షల రూపాయల చెక్కును విశ్వానికి అందజేశాడు. వక్తలంతా ప్రసంగించాక విశ్వం ప్రతిస్పందిస్తూ....

"దేశంలో ఎందరో నిర్భాగ్యులు ఎయిడ్స్ మహమ్మారి వాతన పడి మరణిస్తున్నారు. నా చిత్రానికి ఎవరైతే సహకరించారో ఆమె ఈ ప్రాణాంతకమైన వ్యాధికి బలైంది. నాకొచ్చిన ఈ యాభై లక్షల్ని సభాముఖంగా ఎయిడ్స్ కంట్రోల్ అథారిటీ వారికి డోనేట్ చేస్తున్నాను" అని ఉద్వేగ భరితంగా ప్రకటించాడు విశ్వం. సభంతా కరతాళ ధ్వనులతో మారుమోగిపోయింది.

---

## పాయసం పద్యాలు

### అధికారగణం!

అధికారగణానికి 'కొలెస్ట్రాల్' జాస్తి
పైలు కదలదు, నిద్ర వదలదు పని నాస్తి
ప్రశ్నిస్తే కన్నెర్ర బదులిస్తే మెంటల్ కోతి
సిన్సియారిటీ బేఖాతర్ బహు నీచమీ జాతి!

* * *

పుట్టుకతో వచ్చిన బుద్ధి పోదు
పుడకలతోగాని, సర్దుకుపోలేడు
గొడవలతోనే వాడి బతుకు మూడు
చస్తే కన్నీటిబొట్టు కార్చేవాడుండడు !

* * *

ఆకారం వేరు బుద్ధి వేరు, దేనికదే వేరు, వేరు
అందుకే కదా పెద్దలు గుణం ప్రధానమన్నారు
పిల్లనిచ్చేటప్పుడు పరీక్షించాలి ముమ్మారు
గుణముండేదేమ్లే సుఖపడుతుంది నో కంగారు!

### రైలు కిటికీలు !

రైలు కిటికీల్లోంచి ఎన్నో కాన్వాసు చిత్రాలు
నదులు, పర్వతాలు, అడవులూ చిత్ర విచిత్రాలు
జీవితం ఘటనల్ని స్పృశించే స్మృతుల పత్రాలు
మొత్తానికి రైలు కిటికీలు ప్రపంచాన్ని చూపే
నేత్రాలు !

**- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి**